## ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఉన్నా !
## నియమ నిబంధనలు ఏవి?



**కోదాడ అర్బన్:అక్టోబర్ 3(ఆంధ్రప్రభ):** కోదాడ పట్టణంలో ట్రాఫిక్ నియమ నిబంధనల ప్రకారం రోడ్లపై ఉన్న ఆక్రమణలను తొలగించుట గాని, వ్యాపారులు ఫుట్ పాత్ లు దాటి తారు రోడ్డు వరకు ఆక్రమించి వారి సామానులు డిస్ ప్లే చేయుట ,తోపుడు బండ్ల వారికి అద్దెకు ఇప్పుట చేస్తున్నా గాని, బహుళ అంతస్తులు వారు సెల్లార్లను అద్దెకు ఇచ్చి రోడ్డును పార్కింగ్ స్థలంగా ఉపయోగిస్తున్న గాని, కమర్షియల్ బ్యాంకులకు, మున్సిపాలిటీ క మర్షియల్ షాపులకు, హాస్పిటల్స్,, హోటల్స్ కు పార్కింగ్ స్థలం లేక రోడ్లపైనే పార్క్ చేస్తున్నా, రోడ్లపైనే గుడిసెలలో కాపురాలు చేస్తున్నా, రోడ్లకు అడ్డంగా విద్యుత్ ట్రాన్సారాలు, అక్రమ నిర్మాణాలు (రంగా థియేటర్ షాపులు, డి.ఎస్.పి ఆఫీస్) మొదలగు అనేక అడ్డంకులు ఉన్న పట్టించుకున్న దాఖలాలు లేవు. కనుక

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న నాయకులు

**చిలుకూరు:** మండలం లోని మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయంలో, గ్రామ పంచాయితీ కార్యాలయాల్లో శుక్రవారం జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా గాంధీజీ చిత్ర పటా లకు మాల వేసి నివాళ్లు అర్పించారు. తహ సీల్దార్ ధ్రువ కుమార్, ఎంపీ డీవో గిరిబాబు అధికారులు పాల్గొన్నారు. బాపూజీ శాఖా గ్రంధా లయంలో మండల కేంద్రంలోని బాపూజీ శాఖ గ్రంధాలయంలో మహాత్మా గాంధీ జయంతి వి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గాంధీ ఆశయ సాధన కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి సర్వయ్య, గ్రంథాలయం మాజీ చైర్మన్లు అత్తులూరి శ్రీనివాసరావు,అంబాల వెంకటి నాయకులు గరిణె శేషగిరి, కొడా రు బాబు, ఎడవల్లి పుల్లారావు, సాంధు మియా, కొల్లు సత్యనారాయణ, అలసకాని వెంకటయ్య, శివ వివిధ పార్టీల నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు అందజేత



**నడిగూడెం ,అక్టోబర్ 3. (ఆంధ్రప్రభ).**సూర్యాపేట జిల్లా ,నడిగూడెం మం డలం,రామాపురం గ్రామంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ యూత్, అంబేద్కర్ యూత్, శివ గణేష్ యూత్ ఆధ్వర్యంలో బతుకమ్మలు పేర్చిన మన గ్రామ ఆడబిడ్డలకు బిందెలను విజేతలకు బహుమతులు అందజేశారు.

## ముగిసిన దేవీ నవరాత్రి వేడుకలు



అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం

**మునగాల,అక్టోబర్ 3, ఆంధ్రప్రభ :** మునగాల మండల పరిధిలోని పలు గ్రామాల్లో అత్యంత వైభవ పేతంగా నిర్వహించిన దేవీ నవరాత్రి ఉత్సవాలు ముగిశాయి. ఈ సం దర్భంగా నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారిని ఊరేగింపుగా డప్పు వాయి ద్యాల మధ్య కోలాట సం దడితో గ్రామ పురవీధుల్లో తిప్పుతూ పూజలు నిర్వహించారు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో ఏర్పాటు చేసిన వేష ధారణలు పలువురు చూప రులను ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం నిమజ్జనం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో
## దసరా పండుగ వేడుకలు

**మునగాల ,అక్టోబర్ 3, ఆంధ్రప్రభ :**మునగాల మండల పరిధిలోని పలు గ్రామాల్లో దసరా పండుగ వేడుకలను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో షమీ పూజ కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం పాలపిట్ట చూస్తే శుభ సూచకమని గ్రామస్తులు గ్రామ చివర కి వెళ్లి పాలపిట్టను చూశారు. తొలుత ఇండ్ల కు మామిడి తోరణాలు కట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి వాహన పూజ ఆయుధ పూజ తదితర కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# దేశ రక్షణలో పనిచేయడం ఆనందంగా ఉంది



రవిని సన్మానిస్తున్న రాష్ట్ర గౌడ సంఘం నాయకులు పేర్లను ప్రసాద్

**చిలుకూరు అక్టోబర్ 03 (ఆంధ్రప్రభ)** ఆర్మీ జవానుగా దేశ రక్షణలో 22 సంవత్సరాలు పనిచేయటం చాలా ఆనందంగా ఉందని చిలుకూరు గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ బెల్లంకొండ రవి అన్నారు. సెప్టెంబర్ 30 తేదీన పదవీ విరమణ చేసి చిలుకూరు వచ్చిన సం దర్భంగా బంధువులు మిత్రులు శ్రేయోభిలాషులు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దేశ ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారంటే సైనికుల శ్రమ ఎంతో ఉందని అన్నారు. సైనికుల పట్ల ప్రజల్లో ఇంత ఆప్యాయత, అభిమాన ఉండటం ఎంతో సంతోషదాయకమని అన్నారు. ఒక సైనికుడ్ని ఆదరించి ఘనస్వాగతం పలికిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అభయ అంజనేయ స్వామి దేవాలయం నుండి బస్టాండ్ సెంటర్, చిలుకూరు గ్రామ పంచాయితీ వద్ద కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం అభినందన సభ ఏర్పాటు చేసి రవి తల్లిదండ్రులు బెల్లం కొండ వేల్పాద్రి రా ములమ్మ,ను జవాన్ రవి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ 22 ఏళ్ల పాటు దేశానికి సేవలందించిన రవి ని ఆదర్శంగా తీసుకొని దేశ రక్షణలో పాల్గొనాలని పలువురు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ సంఘం నాయకులు కే ఎల్ ఎన్ ప్రసాద్, కొండ కోటయ్య, అంబాల రాంబాబు, జానకి రావాచారి, బెల్లంకొండ రమణ నాగయ్య, పొందూరు రమేష్ బాలేబోయిన రాంబాబు, చిలువేరు ఆంజనేయులు,బెల్లంకొండ ఉపేందర్, కొండా ఉపేందర్, విశ్రాంత ఉపాధ్యాయులు కస్తూరి సైదులు హుస్సేన్, పుట్టపాక అంజయ్య, బెల్లం కొండ గోవర్ధన్, వివిధ పార్టీల నాయకులు, మేధావులు, ఉపాధ్యాయులు కుటుంబ సభ్యులు, విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కనకదుర్గమ్మ జాతర వేడుకలు



జాతర వేడుకల్లో ప్రభ బండ్ల ఏర్పాటు

**మునగాల ,అక్టోబర్ 3, ఆంధ్రప్రభ** :మునగాల మండల కేంద్రంలో కనకదుర్గమ్మ జాతర వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ప్రభలు ఏర్పాటు చేసి గ్రామ పురవీధుల గుండా తిప్పుతూ సం దడి వాతావరణం లో పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. కనకదుర్గమ్మ అమ్మవారు ఉత్సవ విగ్రహాలు గ్రామంలో పురవీధుల గుండా తిప్పుతూ పూజలు అందుకున్నారు. మహిళలు నీళ్లు ఆర బోసి పూజలు చేసి తీర్థప్రసా దా లుఅం దుకున్నారు. దసరా తెల్లవారి కనకదుర్గమ్మ జాతర నిర్వహించడంతో ఇండ్లకు వచ్చిన బంధుమిత్రులతో గ్రామం ఒక్కసారిగా కలకలలాడి పోయింది. అనంతరం వనభోజన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి ఒక్కరూ వారి వారి పొలాల వద్దకు , తోటలకు వెళ్లి పిల్లలు బంధు సమేతంగా ఆహ్లాద వాతావరణం గడిపి నట్లు పలువురు తెలిపారు. ఆలయ కమి టీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా ఏర్పాట్లు నిర్వహించారు.

## మునగాలలో వనభోజన కార్యక్రమం



భోజన కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాపతి కుటుంబ సభ్యులు

**మునగాల, అక్టోబర్ 3, ఆంధ్రప్రభ** :మునగాల మండల కేంద్రంలోని కనక దుర్గమ్మ జాతర సందర్భంగా వన భోజన కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామానికి చెందిన ప్రజాపతి కుటుంబ సభ్యులు వన భోజనాలకు వెళ్లారు. కుటుంబ సమేతంగా వెళ్లి నా వన భోజనాల్లో పలు సాంస్కృతిక , పోటీ తత్వ కార్యక్రమాలు ఏర్పాటు చేసి ఆనందోత్సవం మధ్య గడపడం జరిగింది. నిత్యం అనేక రకాల ఒత్తిడి జీవనం గడుపుతున్న నేపథ్యంలో ఒక్కసారిగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంతో ప్రతి ఒక్కరు వారి యొక్క అలసటను ఒక్కసారిగా మరిపించినట్లు అయిందని పలువురు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాపతి కుటుంబ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దామోదర్ రెడ్డి భౌతికకాయానికి
## కీసర సంతోష్ రెడ్డి నివాళి



నివాళులర్పిస్తున్న సంతోష్ రెడ్డి

**మోతె, అక్టోబర్3(ఆంధ్రప్రభ) :** మాజీ మంత్రి (టైగర్) రాంరెడ్డి దామోదర్ రెడ్డి భౌతి క కాయానికి సూర్యాపేట జిల్లా మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు కీసర సంతోష్ రెడ్డి నివాళు లర్పించారు. హైదరాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రి లో చికిత్స పొందు తూ రెండు రోజుల క్రితం దామో దర్ రెడ్డి మృతి చెందారు. శుక్రవారం ప్రజల సందర్శనార్థం జూబ్లీహి ల్స్‌లో ని ఆయన నివాసంలో భౌతికకాయా న్ని ఉంచారు. కీసర సం తోష్ రెడ్డితో పాటు పలువురు మండల నాయ కులు కిసాన్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముది రెడ్డి మధుసూదన్, పుల్లా రావు, యూత్ మోతె మండల అధ్యక్షులు వెలుగు వీరన్న, గడ్డం రాంరెడ్డి,సోషల్ మీడియా మండల అధ్యక్షులు అర్వపల్లి గణేష్ తదితరులు పార్థివదేహానికి నివాళులర్పించారు.

## ఘనంగా
## అమ్మవారి శోభాయాత్ర



అమ్మవారి శోభయాత్ర ఘనంగా నిర్వహిస్తున్న దృశ్యం

**చిట్యాల, అక్టోబర్ 3 ,ఆంధ్రప్రభ):** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో పదో వార్డులో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో దేవీ శరన్నవరాత్రులు లో భాగంగా క నకదుర్గ అమ్మవారి శోభాయాత్రను శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భక్తులు భవాని మాలలు ధరించి అమ్మవారిని తొమ్మిది రోజులపాటు వివిధ రూపాల్లో కొలుచుకున్నారు. అమ్మవారి శోభాయాత్రను డప్పు కళాకారులతో ఆటపాట నృత్యాలతో అంగరంగ వైభవంగా చిట్యాల పురవీధులలో సా గించారు. ఈ కార్యక్రమంలో భవాని మాలదారులు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, పుర ప్రముఖులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు.


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం: 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్,
కొత్తఢిల్లీ-110025 సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్ మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా ఉ॥11.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

**వేలం తేది : 14-10-2025న ఉ॥11.00గం॥లకు**

| క్ర.సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు |
|---|---|---|---|
| 1 | జూబ్లీహిల్స్ | 103942517982 | బుర్రు రమేష్ |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్